RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440


తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 35 పేజీలు: 04 ఆదివారం 20 జూలై 2025

## ఎవరికీ షేక్ హ్యాండ్స్ ఇవ్వొద్దు



మన సాక్షి గొంతుక డెస్క్ వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రజలకు కీలక సూచనలు చేసింది.బయట వ్యక్తులతో కరచాలనం వీలైనంతగా తగ్గించాలని, శానిటైజర్ వాడడం ద్వారా పరిశుభ్రత మెయింటైన్ చేయాలని కోరింది. ఎవరైనా జలుబు జ్వరం లాంటి లక్షణాలతో బాధపడితే వీలైనంత త్వరగా ఆసుపత్రిలో అడ్మిట్ చేయాలని కోరింది. ఇక స్థానిక ఆసుపత్రుల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, సిబ్బంది సహకారం తీసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలకు సూచించింది.

## మూడో అతి పెద్ద ఆర్థికశక్తిగా భారత్



మన సాక్షి గొంతుక డెస్క్ 2027 నాటికి దేశం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ గా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఉత్తరాఖండ్‌లోని రుద్రపుర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అమిత్ షా ప్రసంగిస్తూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. 2014లో భాజపా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి దేశంలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. పదేళ్లలో దేశాభివృద్ధిలో 60శాతం పెరుగుదల చోటుచేసుకుందని పేర్కొన్నారు


## నన్ను చంపాలని చూశారు..

## వారిని రాజకీయాల నుంచి ఊడ్చేయాలి


మన సాక్షి గొంతుక డెస్క్ తిరుపతి తనకు ఎంతో ప్రత్యేకమైన స్థలమని, చదువుకుంటూనే తాను ఎమ్మెల్యే అయిన స్మృతులను గుర్తు చేసుకున్నారు. తనను నక్సలైట్లు చంపాలని చూశారని.. కానీ తిరుమల వెంకటేశ్వరస్వామి అనుగ్రహంతో ప్రాణాలతో బయటపడ్డానని అన్నారు.అంతే కాకుండా తాను ఎప్పుడూ హత్యా రాజకీయాలు చేయలేదని.. అలాంటి ఆలోచనలుంటే చాలా మందిని వదిలి పెట్టేవాడిని కాదని తెలిపారు. ప్రజాసేవే తన ధ్యేయమని చంద్రబాబు పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు వైఎస్ వివేకానందారెడ్డిని చంపి గుండె పోటు అంటూ వైసీపీ నేతలు డ్రామాలు ఆడారని ఆరోపించారు. రాజకీయాల్లోకి నేర చరిత్ర ఉన్నవాళ్లు రావడం విషాదకరం అని.. ఇంట్లో చెత్తను ఊడ్చినట్లు రాజకీయాల నుంచి కూడా అలాంటి వారిని ఊడ్చేయాలని అని వ్యాఖ్యానించారు.



## కంకికి 1000 గింజలు ఉండేలా



మన సాక్షి గొంతుక డెస్క్ వరి పంటకు సంబంధించి ప్రస్తుత కాలంలో కంకికి 150 నుంచి 200 గింజలు వస్తున్నాయి. ఇక గత ఏడాది అక్టోబరులో విడుదలైన డీఆర్ఆర్ ధాన్ 75, 76 రకాల్లో వరి కంకికి 450 నుంచి 500 గింజలు వస్తున్నాయి.తుది ఫలితాల అనంతరం మరో రెండేళ్లలో ఈ రకం అందుబాటులోకి రానుంది. కంకికి వెయ్యి గింజలతో ఎకరానికి పది టన్నులు పండే వరి వంగడం 2027 డిసెంబరు నాటికి అందుబాటులోకి తేవాలని సంకల్పించామని ఐఐఆర్ఆర్ శాస్త్రవేత్తలు తెలిపారు




## ఐదురోజుల పాటు విస్తారంగా వర్షాలు

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలోని పలు ప్రాంతాల్లో శనివారం భారీవర్షాలు కురిశాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం శాస్త్రవేత్త ఎ ధర్మరాజు 'కు చెప్పారు.రంగారెడ్డి జిల్లా చేవెళ్ల, యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట, సిద్దిపేట జిల్లా హుస్నాబాద్,వికారాబాద్ జిల్లా నవాబ్‌పేటలలో శనివవారం 10 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైందని ఆయన చెప్పారు.సిద్దిపేట జిల్లా నంగనూర్ లో 9సెంటీమీటర్ల వర్షం కురిసింది. మెదక్ జిల్లా మెదక్ ,రామాయంపేట, హైదరాబాద్ జిల్లా హిమాయత్‌నగర్ లో 8 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైందని ఆయన తెలిపారు. హైదరాబాద్ జిల్లా షేక్‌పేట్ లో 7,రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో 7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.



## కేటీఆర్ కు మైనంపల్లి వార్నింగ్

మన సాక్షి గొంతుక డెస్క్ గతంలో కేటీఆర్ షాడో సీఎంగా వ్యవహరించారని, సిరిసిల్ల ప్రజలు ఆయనకు బుద్ధి చెప్పే రోజులు వస్తాయన్నారు. కేటీఆర్ ఇష్టానుసారం మాట్లాడుతున్నారని మైనంపల్లి మండిపడ్డారు. నరం లేని నాలుక మాదిరి కేటీఆర్అహంకారపూరితమాటల ున్నాయన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల అరాచక పాలనపై ఓ బుక్ రాసి గడప గడపకు పంచుతానని తెలిపారు.




## డేటా కాదు... తెలంగాణ మెగా హెల్త్ చెకప్

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలో జరిగిన కులగణన కేవలం డేటా సేకరణ కాదని.. ఇది తెలంగాణ మెగా హెల్త్ చెకప్‌గా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి, సామాజిక న్యాయం అమలు చేసేందుకు కులగణన ఉపయోగపడుతుందన్నారు.కులగణనపై సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని నిపుణుల కమిటీ ఎంసీహెచ్ఆర్‌డీలో సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమైంది. 300 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. కులాల వారీగా వెనుకబాటుతనాన్ని విశ్లేషించిన కమిటీ.. కొత్త పాలసీలతో పాటు ప్రస్తుత విధానాలను మెరుగుపరిచేందుకు అవసరమైన సూచనలను నివేదికలో పొందుపర్చింది. కమిటీ సూచనలపై కేబినెట్‌లో చర్చించి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోనుంది.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రైలు ఢీకొని

# గుర్తుతెలియని వ్యక్తి మృతి



మన సాక్షి గొంతుక/మల్యాల, (నేరెళ్ళ శ్రీనివాస్ )మల్యాల-పూడూర్ రైల్వే స్టేషన్ల మధ్య 55 -60 సంవత్సరాల వయసుగల ఒక వ్యక్తి రైలు ఢీకొని మరణించినట్లు తెలిపారు.అతని వద్ద ఎలాంటి ఆధారాలు లేవు. ఒంటి పై నలుపు రంగు ప్యాంటు గడుల ఫుల్ షర్టు కలిగి ఉన్నాడు.మంచిర్యాల రైల్వే ఎస్ఐ మహేందర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.ఎవరైనా గుర్తు పట్టినట్లు అయితే వెంటనే ఈ నంబర్లను 8328512176- 970 1112343 సంప్రదించాలన్నారు.



# ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్ కు దీటుగా

## కందిబండ అంగన్ వాడి స్కూల్..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 19 ప్రైవేట్ స్కూళ్ళు రాజ్యమేలుతున్న ఈ రోజుల్లో ప్రైవేట్ స్కూల్ తో కందిబండ అంగన్ వాడి స్కూల్ దూసుకెళ్తుంది.వివరాల్లోకి వెళితే హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుళ్ల శివారులోని కందిబండ అంగన్ వాడి సెంటర్ లోని స్థానిక టీచర్ సుమలత ఇక్కడి పిల్లలకు గత 22 సంవత్సరాల నుండి ప్రైవేటు స్కూల్ తో దీటుగా ఇంగ్లీష్ బోధనను పిల్లలకు అర్థమయ్యే రీతిగా విద్యను బోధిస్తున్నారు. ఈ పిల్లలు ఇంగ్లీష్ రైమ్స్ టేబుల్స్ అనేక రీతిలో చెప్పడం విశేషం దీన్ని గమనించిన సూపర్ వైజర్లు పద్మావతి. ఉమ. సి.డి.పి.ఓ. స్వాతి మేడం జిల్లా అధికారి అయిన డి. డబ్ల్యు..ఓ జయంతి గారి దృష్టికి తీసుకుపోయారు.పరకాల ప్రాజెక్టు మీటింగులో అంగన్ వాడి టీచర్ సుమలతను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులతో పాటు అంగన్ వాడి టీచర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రైవేట్ స్కూల్లో ఫీజులు కట్టలేక ఇబ్బంది పడుతున్న పేద పిల్లలకు ఇది ఒక వరంగా ఉందని కంది బండ వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# గోదాం నిర్మాణనికి స్థల పరిశీలన...

ఖిల్లా ఘనపూర్ మండల్ జులై 19 ( మన సాక్షి గొంతుక ):ఏదుల మండల కేంద్రంలో నూతన వ్యవసాయ గోదాంల నిర్మాణానికి స్థలం పరిశీలిస్తూ పదివేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంల నిర్మాణం ఈ గోదాంల నిర్మాణం తో ఏదుల గోపాల్ పేట్, రేవల్లి, మండలంలోని రైతులలకు ఎంతగానో ఉపయోగపడుతుంది.ఇందుకు సంబంధించిన భూ సేకరణను వేగంగా పూర్తి చేయాలని పేర్కొనడం జరిగిందికార్యక్రమంలో గోపాల్పేట,రేవల్లి, ఏదుల మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మమకారంలోను మనసున్న మారాజు కేసీఆర్

## చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్



మన సాక్షి గొంతుక/మల్యాల, (నేరెళ్ళ శ్రీనివాస్ )బిఆర్ఎస్ కర్యకర్తలను కంటికి రెప్పలా కాపడుకునేది బిఆర్ఎస్ పార్టీయే అనారోగ్యనికి గురైయిన బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ క్యాతం శ్యాం సుందర్ రెడ్డి కి స్వయంగా చికిత్స చేయించిన గొప్ప మానవతవాది అనిపించుకున్నారు.మల్యాల మండలం రాంపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ క్యాతం శ్యాంసుందర్ రెడ్డి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యనికి గురై, చికిత్స కు కూడా డబ్బులు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయం వివిధ సామాజిక మధ్యమాలలో కేసీఆర్ దృష్టికి రాగా, స్వయంగా బాధితునికి ఫోన్ లో మాట్లాడి, హైదరాబాద్ కు రమ్మని అంబులెన్సు సౌకర్యం ఏర్పాటు చేసారు.అనంతరం యశోద హాస్పిటల్ లో మెరుగైన వైద్యం చేయించు కొని, డిశ్చార్జ్ అయి ఇంటికి రాగా, బిల్లులకు సంబంచిన డెబ్భై వేల రూపాయలు చెక్కును కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో పంపించగా, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కలసి శ్యాం సుందర్ రెడ్డి కి అందించారు.ఈ సందర్భంగా సుంకె రవిశంకర్ మాట్లాడుతూ గోప్ప మనసున్న మారాజు కేసీఆర్ అని కొనియాడారు.బిఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలాగా కాపాడుకుంటాం అని అన్నారు.ఈ కార్యక్రమం మాజీ జడ్పీటీసీ రామ్మోహన్ రావు, రాంపూర్ మాజీ సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి,సాగర్ రావు,పార్టీ మండల అధికార ప్రతినిధి అజారుద్దీన్,తదితరులు పాల్గొన్నారు.



# మాంటిస్సోరి హై స్కూల్ గద్వాలలో ఘనంగా

# బోనాల సంబరాలు

మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి జులై 19 విజయ భాస్కర్మాంటిస్సోరి ట్రెడిషన్స్ హైస్కూల్ బురద పేట, డ్యామ్ రోడ్ గద్వాలలో ఘనంగా బోనాల పండగ సంబరాలు జరుపుకున్నారు. ప్రతి ఏటా ఆషాడ మాసంలో జరుపుకునే బోనాల పండగ విశిష్టతను గురించి పాఠశాల కరస్పాండెంట్ శ్రీ పి రవి ప్రకాష్ రెడ్డి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పోతురాజు, అమ్మవారి వేషధారణలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ పి రవి ప్రకాష్ రెడ్డి , ప్రిన్సిపల్ శ్రీ పి సుమ బిందు పి నిరంజన్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# పల్లె పల్లెకు కాంగ్రెస్ పార్టీ



మన సాక్షి గొంతుక/మల్యాల, (నేరెళ్ళ శ్రీనివాస్)ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మల్యాల మండలం లోని పలు గ్రామాలలో పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా పండగ కార్యక్రమాన్ని లంబాడిపల్లి, మ్యాడంపల్లి గ్రామలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి, ఏఎంసి మల్యాల చైర్మన్ బత్తిని మల్లేశ్వరి- శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఎలాంటి అవినీతి లేకుండా పార్టీలకతీతంగా చొప్పదండి నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడిపిస్తు ప్రజలకు సేవ చేస్తున్న విధానాన్ని వివరించి రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించవలసిందిగా కోరనైనది.ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శనిగరపు తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మ్యాక లక్ష్మణ్, తక్కల పల్లి,పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, లంబాడి పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రయ్య, గుర్రం వెంకన్న గౌడ్ ముత్యాల నరసింహారెడ్డి, మరాటి సత్యన్నా,మరాటి గంగారెడ్డి, బండి రవి గౌడ్, జంగిలి హనుమంతు,కరుణాకర్,సురేష్,దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



# శంకర్‌పల్లిలో ఎక్స్ ప్రెస్

# రైళ్లు ఆపాలని,



ఎంఎంటీఎస్ రైలును పొడిగించాలని రైల్వే మంత్రికి స్థానిక బిజెపి నాయకుల వినతి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ కు శనివారం కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ విచ్చేశారు. ఈ సందర్భంగా

శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ లో పలు రైళ్లను ఆపాలని కేంద్ర మంత్రులు వారు కోరారు.

1) ట్రైన్ నెంబర్ 17319 హుబ్లీ జంక్షన్ నుండి హైదరాబాద్ వెళ్లే రైలు
2) ట్రైన్ నెంబర్ 18520 ముంబై ఎల్.టి.టి నుండి విశాఖపట్నం జంక్షన్ రైలు
3) ట్రైన్ నెంబర్ 12750 బీదర్ నుండి మచిలీపట్నం
4) ట్రైన్ నెంబర్ 17320 హైదరాబాద్ నుండి హుబ్లీ జంక్షన్ రైలు
5) ట్రైన్ నెంబర్ 18519 విశాఖపట్నం జంక్షన్ నుండి ముంబై రైలు
6) ట్రైన్ నెంబర్ 12749 మచిలీపట్నం నుండి బీదర్ రైళ్లను ఆపాలని, ఎంఎంటీఎస్ రైలు లింగంపల్లి నుండి శంకర్‌పల్లి వరకు పొడిగించాలని వారు కోరారు. కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్టు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# స్థానిక సంస్థ ఎన్నికల సమావేశం

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజుముస్తాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలోస్థానిక సంస్థల ఎన్నికల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దండి నరసింహారెడ్డి, జిల్లా మాజీ ఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా, ముస్తాబాద్ మాజీ సర్పంచ్ నల్ల నరసయ్య, ముస్తాబాద్ మాజీ పట్టణ అధ్యక్షులు రాచమడుగు సంతోష రావు, గూడూరి భరత్, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు చెవుల మల్లేశం, ముస్తాబాద్ మండల యూత్ అధ్యక్షుడు శీలం స్వామి, ముస్తాబాద్ మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ అన్వర్, ముస్తాబాద్ మండల బి.ఆర్.ఎస్.వి అధ్యక్షుడు అధ్యక్షుడు ఎండి నవాజ్, ముస్తాబాద్ యూత్ నాయకుడు యాదగిరి, బి ఆర్ ఎస్ వి యూత్ నాయకుడు గుణశేఖర్, శెరయ్య, ముక్క మల్లయ్య తదితరులు పాల్గొన్నారు



# రాఖీ పండుగ నేపథ్యంలో

# ప్రత్యేక పాట చిత్రీకరణ....

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 19 హైదరాబాద్ మొగుళ్ళపల్లి మండలములోని అకినపల్లె గ్రామములో రాఖీ పండుగచ్చేరన్నయ్య పాట చిత్రీకరణ జరిగింది. ఈ పాట రిటైర్మెంట్ అడిషనల్ ఎస్పీ కటంగూరి రాము నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో వర్ధమాన గేయ రచయిత శ్రీపతి రాము రచించిన ఈ పాటను కటంకూరి శ్రీరామ్ రెడ్డి టెంకాయ కొట్టి ప్రారంభించి ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచం లో అన్న చెల్లెల బంధం ఎంతో గొప్పదని అదేవిధంగా రాఖీ పండుగ వస్తే ప్రతి పుట్టినిల్లు ఒక బృందావనంగా మారిపోతుందని చిన్ననాటి ప్రేమలు ఆప్యాయతలు అనురాగాలు మరిచిపోవద్దని శ్రీరామ్ రెడ్డి అన్నారు మరియు మానవ విలువలను కాపాడాలని తెలియజేస్తూ ప్రతి ఒక్కరు సోదర భావంతో కలిగి ఉండాలని అన్నాచెల్లెల ప్రేమ కలకాలం ఉండాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నటులు, లక్ష్మి ,అంజలి, పి ఎల్ రెడ్డి ,విజయ్, సంగీత దర్శకులు కిట్టు కిస్, రచయిత దాసారపు నరేష్, కెమెరామెన్ సంతోష్ స్టార్, కొరియోగ్రాఫర్ ప్రభు, ఎడిటింగ్ వర్షిత్ బామ్మర్ది, చైల్డ్ ఆర్టిస్ట్ స్వేచ్ఛ శృతి, రిషిధర్, కేతపాక ప్రసాద్,అందే, డప్పు సత్తి, రహీం, హర్షవర్ధన్ ,లడ్డు గ్రామస్తులు పాల్గొన్నారు.



# గొల్లపెల్లి మోడల్ స్కూల్ లో

# ఘనంగా తెలంగాణ బోనాలు




జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం మన సాక్షి గొంతుక: 19 జులై (గంగాధర మధుసూదన్)తెలంగాణ సంస్కృతిలో భాగమై,తెలంగాణ పండగలలో ఒకటైన బోనాల పండుగను పురస్కరించుకొని, గొల్లపెల్లి మండలకేంద్రం లో ని మోడల్ స్కూల్ నందు ప్రిన్సిపల్ సుంకరి రవి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా తెలంగాణ బోనాల పండుగ జరిగింది. ఇందులో భాగంగా పాఠశాలను రంగులతో ముస్తాబు చేశారు.పాఠశాల ఆవరణలో విద్యార్థినీలు భక్తిశ్రద్ధలతో బోనాలను వండి ఊరేగింపుగా స్థానిక పోచమ్మ ఆలయం వద్ద అమ్మవారికి బోనాలను, నైవేద్యాలను, మొక్కులను సమర్పించారు.కోలాటాలు, పోతరాజు వేషాలు, పులి వేషాలు, వారి అద్భుతమైన విన్యాసాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుంకరి రవి మాట్లాడుతూ, “తెలంగాణ రాష్ట్ర బోనాల పండుగను తమ పాఠశాలలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, దీని ద్వారా విద్యార్థులకు తెలంగాణ కళలు, సంస్కృతి సామాజిక సంబంధాలు, నాయకత్వ లక్షణాలు, బృంద చర్చలు, మొదల అంశాలపైన ప్రత్యక్ష అనుభవం కలుగుతుందని, ఇవి విద్యార్థి మూర్తిమత్వం అభివృద్ధి చెందడానికి ఎంతగానో దోహదపడుతుందని తెలియజేశారు.”ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

3

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

ఆదివారం 20 జూలై 2025

# సబ్బండ కులాలు ఏకమవ్వాలి

## బీసీల రాజ్యాధికారానికి ఐక్యతే మార్గం  మెట్టుకాడి శ్రీనివాస్

## గుండు ఆంజనేయులు రాష్ట్ర కార్యదర్శి, దేవేందర్‌కు ఉపాధ్యక్ష బాధ్యతలు





హైదరాబాద్, జూలై 19 (మన సాక్షి గొంతుక):తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు రాజ్యాధికారం సాధించాలంటే, అన్ని సబ్బండ కులాలు ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రాష్ట్ర బీసీ మహాసభ విస్తరణ కార్యక్రమంలో భాగంగా నగరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి నియామకాలు చేపట్టారు. గుండు ఆంజనేయులను రాష్ట్ర కార్యదర్శిగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాయకుడు దేవేందర్‌ను కార్మిక విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించారు. నియామక పత్రాలను మెట్టుకాడి శ్రీనివాస్ స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మెట్టుకాడి శ్రీనివాస్ మాట్లాడుతూ..“స్థానిక సంస్థల ఎన్నికల్లో మన ఓటు మనకే నినాదంతో బీసీలు గెలిచేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలి. ఐక్యతతో ముందుకు సాగితేనే రాజ్యాధికారాన్ని సాధించగలం” అని స్పష్టం చేశారు. అలాగే విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాల్లో బీసీలు ఎదగాల్సిన అవసరముందని మానపాటి ప్రదీప్ కుమార్ అభిప్రాయపడ్డారు.ఏవీఎం శ్రీధర్ వర్మ (రంగారెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షుడు) మాట్లాడుతూ “బీసీలలోని సబ్బండ కులాల మధ్య ఐక్యతను పెంపొందించుకుంటేనే సమర్థవంతమైన నాయకత్వం ఏర్పడుతుంది. విభజన కాకుండా సమగ్రతవైపు దృష్టిపెట్టాలి” అన్నారు.గుండు ఆంజనేయులు మాట్లాడుతూ..“నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా. రాష్ట్రవ్యాప్తంగా బీసీ మహాసభ కమిటీలను ఏర్పాటు చేసి, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తా” అని హామీ ఇచ్చారు.దేవేందర్ మాట్లాడుతూ..“కార్మిక విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నన్ను ఎన్నుకోవడం నాకు గౌరవం. కమిటీల ఏర్పాటుతో బీసీలను చైతన్యపరుస్తాను” అన్నారు.ఈ సమావేశంలో బీసీ మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కందమూరి బ్రహ్మయ్య, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కే కృష్ణాజీ, రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా భరత్, మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్, హరిప్రకాష్ గౌడ్, మంజుల, పుష్ప తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ నాయకులు ఒత్తిడి సరికాదు.

మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతిని ధి జులై 19 విజయ భాస్కర్ బహుజన సమాజ్ పార్టీ గద్వాల్ నియోజకవర్గం అధ్యక్షులు బండారి రాజు జిల్లా కేంద్రం లో బహుజన సమాజ్ పార్టీ గద్వాల నియోజకవర్గ అధ్యక్షులు బండారి %ం% రాజు మాట్లాడుతూ గ్రంథాలయ సెక్రెటరీ శ్యామ్ సుందర్ యే తన విధులు సక్రమంగా నిర్వహిస్తున్న కావాలనే కొందరు దళిత ఆఫీసర్ పైన ఆరోపణలు చేయడం తగదన్నారు, సెక్రెటరీ పదవి నుండి తొలగించాలని ఉద్దేశంతోనే సెక్రెటరీ గారి పైన లేనిపోని ఆరోపణలు చెయ్యడం దుర్మార్గం అని అన్నారు, గతం లో ఈ జిల్లా గ్రంథాలయ సెక్రెటరీగా ఉన్న వ్యక్తి పైన కూడా ఈ విధమైన ఆరోపణలు, మరియు నిందలు మోపి ఇక్కడ నుండి పంపి వేయడం జరిగింది, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గారు అన్ని పనులు చూసుకోవాలి కానీ, కేవలం గ్రంథాలయ సెక్రెటరీ గారి మీదే ఆరోపణలు చేయడం మానుకోవాలని అని అన్నారు. అన్ని జిల్లాలలో గ్రంథాలయ భవనాలు ఉంటే జోగులాంబ గద్వాల జిల్లాలో గ్రంథాలయ భవనం మధ్యలోనే ఆపివేయడం జరిగింది, చైర్మన్ గారు దానిపైన మీ పనితనం చూపించి పాఠకులకు మంచి చేయాలన్నారు, తక్షణమే నిర్మాణంలో ఉన్న గ్రంథాలయాన్ని పూర్తి చేయాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో గద్వాల్ మండలం అధ్యక్షులు గుర్రం గడ్డ శివ, వరకుమార్ పాల్గొన్నారు.



# సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన అలంపూర్ ఎమ్మెల్యే

మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి జూలై 19 విజయభాస్కర్జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండలం జల్లాపురం గ్రామం.ఈ రోజు జల్లాపురం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ నీటి సంఘం అధ్యక్షుడు లక్కి రెడ్డి కర్ణసింహారెడ్డి గారి సేవా కృషి తో ఈ గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులకు సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే విజయ్ డు గారి చేతుల మీద అందజేయడం జరిగింది.లబ్ధిపొందిన లబ్ధిదారులు ముందుగా ఎమ్మెల్యే కి జల్లాపురం గ్రామ లక్కిరెడ్డి సింహారెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు లక్కిరెడ్డి కర్ణ సింహారెడ్డి , మాజీ సర్పంచ్ రాంభూపాల్ రెడ్డి సామాజిక కార్యకర్త శాంతకుమార్ , జక్కుల రమేష్ బాబు కరెంట్ ఉశేన్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు



# టీజేయు జిల్లా అధ్యక్షుని కలిసి జర్నలిస్టుల సమస్యలు వివరించిన ఆత్మకూర్ మండల కమిటీ

జులై 19 మన సాక్షి గొంతుక ఆత్మకూర్ (ఎం)మండలం లో వర్కింగ్ జర్నలిస్టులుగా విధులు నిర్వహిస్తున్న తెలంగాణ జర్నలిస్టు యూనియన్ మండల కమిటీ తరపున, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబాని ఆత్మకూరు మండల టీజేయూ అధ్యక్షులు గడ్డం నాగరాజు ,గుర్రం మల్లేష్ మర్యాద పూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా గడ్డం నాగరాజు మాట్లాడుతూ ఆత్మకూరు మండల కేంద్రంలో వివిధ దిన పత్రికలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయాన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి ,జిల్లా కలెక్టర్ హనుమంతరావు దృష్టికి తెసుకెళ్లాలని కోరారు , ఆత్మకూరు మండల వర్కింగ్ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయాన్ని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బీర్ల ఐలన్న కి , కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో టీ జే యూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న , టీ జే యూ జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికొప్పుల శ్రీనివాస్ ,మొహమ్మద్ నబి తదితరులు పాల్గొన్నారు,

## ఏటీఎంలో డబ్బులు పోగొట్టుకున్న వ్యక్తికి గంట వ్యవధిలో డబ్బులు రికవరీ చేసి అందించిన గద్వాల పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్



మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి జులై 19 విజయభాస్కర్పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన బీహార్ వ్యక్తి జోగులాంబ గద్వాల జిల్లా:గద్వాల పట్టణ కేంద్రంలోని రిజిస్టర్ ఆఫీస్ సమీపంలో ఉన్న ఎస్బిఐ ఏటీఎంలో బీహార్ కు చెందిన వ్యక్తి వినోద్ ఖాని ఏటీఎం మిషన్లో 8000 జమ చేసి వెళ్లాడు. కానీ ఏటీఎం మిషన్ లో వేసిన అమౌంట్ రిటర్న్ వచ్చిన సంగతి చూసుకోలేదు బీహార్ కు చెందిన వ్యక్తి. ఆ డబ్బులు అతను ఖాతాలో పడకపోవడంతో వెంటనే పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయడం జరిగింది. స్పందించిన గద్వాల పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్ ఏటీఎం సీసీ కెమెరా మరియు గద్వాల పట్టణ కేంద్రాలలో అమర్చినటువంటి ఏటీఎం ముందు ఉన్న సీసీ కెమెరాల ద్వారా అసలు విషయాన్ని కనుగొన్నాడు. బీహార్ కు చెందిన వ్యక్తి 8000 వేలు డబ్బులు ఏటీఎం మిషన్ లో వేసి వెళ్ళాడు కానీ అవి ఏటీఎం మిషన్ లో జమ కాకపోవడం, వెనకాల ఉన్న వ్యక్తి అట్టి డబ్బులు తీసుకెళ్లడం ఇదంతా సీసీ కెమెరాల ద్వారా పరిశీలించిన పట్టణ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ గంట వ్యవధిలో డబ్బులు తీసుకున్న వ్యక్తి నుంచి 8000 రూపాయలను బీహార్ కు చెందిన వ్యక్తి వినోద్ ఖానీ కు ఎస్సై అందించడం జరిగింది. పోగొట్టుకున్న డబ్బును అందించినందుకు పట్టణ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు బీహార్ వ్యక్తి. అంతేకాకుండా సమస్య తెలిసిన వెంటనే ప్రత్యేకంగా చొరవ తీసుకొని ఏటీఎం సీసీ కెమెరా, ఏటీఎం ముందు ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించి డబ్బులు తీసుకున్న వ్యక్తి నుంచి రికవరీ చేసినందుకు పట్టణ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ కు పలువురు మరియు వారి సిబ్బంది చందు, కిరణ్ కుమార్ అభినందనలు తెలియజేస్తున్నారు

# రేవతి హైస్కూల్లో ఘనంగా ఆషాడ మాస బోనాలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి రేవతి హైస్కూల్లో శనివారం ఆషాడ మాస బోనాలు కరస్పాండెంట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. విద్యార్థినిలు సంప్రదాయ దుస్తులు ధరించి బోనం ఎత్తుకొని అమ్మవార్లకు బోనం సమర్పించారు. అనంతరం కరెస్పాండెంట్ మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రంలో ఆషాడ మాసంలో జరుపుకునే ముఖ్యమైన పండుగ అన్నారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ పావని, జ్యోత్స్నశ్రీ, ఇన్చార్జి అర్చన, సాంబశివరావు, కాశిరావు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# రెండు లక్షల 50 వేల రూపాయల చెక్కును అందించిన ఎం ఎల్ ఏ..

ఖిల్లా ఘనపూర్ జులై 19 (మన సాక్షి గొంతుక ):గోపాల్పేట్ మండల్ కేంద్రం లోని అంబేద్కర్ కాలనీ కి చెందిన బో డో ల్ల చిన్నయ్య అనారోగ్యం తో బాధపడుతున్న తమకు మెరుగైన వైద్యం చేయించు కునేందుకు ఆర్థిక స్తోమత సరియిపోవడం లేదని చిన్నయ్య కుటుంబ సభ్యులు గోపాల్పేట్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడుశివన్న గోపాల్పేట్ ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశిలా రెడ్డికి విన్నవించడం తో వనపర్తి ఎం ఎల్ ఏ మేఘా రెడ్డి దృష్టి కి తీసుకెళ్లారు వెంటనే స్పందించి న ఎం ఎల్ ఏ వెంటనే ప్రభుత్వం తరుపున 2.50000 విలువ గల ఎల్ వో సి ని మంజూరు చేయించారు హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న చిన్నయ్య భార్యకు వనపర్తి జిల్లా టీ పి సీసీ ఎస్ సి సెల్ చైర్మన్ ఎల్ వో సి ని ఇవ్వడం జరిగింది కార్యక్రమం లో గోపాల్పేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కరొళ్ల బాలరాజ్ కోమిరే వెంకటేష్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా సెయింట్ గ్రీగోరియస్ పబ్లిక్ స్కూల్లో బోనాల పండుగ

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:

యాచారం మండల సమీపంలోని సెయింట్ గ్రిగోరియోస్ పబ్లిక్ స్కూల్ లో బోనాల పండుగను అంగరంగ వైభవంగా సాంప్రదాయబద్ధంగా, తెలుగు సాంప్రదాయ దుస్తులు ధరించి, అమ్మవారి బోనాలను ఎంతో చక్కగా ముస్తాబు చేసి భక్తిశ్రద్ధలతో జరిపారు. విద్యార్థులు ప్రత్యేకంగా అలంకరించిన బోనాలతో ఊరేగింపు నిర్వహించి, జానపద గీతాలు పాడుతూ, నృత్యాలతో పండుగకు, తెలుగు సంస్కృతి గొప్పతనాన్ని విద్యార్థిని విద్యార్థులు, ప్రదర్శించారు.నూతనంగా ఓ రూపాన్ని ఇచ్చారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఇంటర్ హౌస్ పోటీలు కూడా నిర్వహించబడ్డాయి. విద్యార్థులు సాంస్కృతిక, క్రీడా, కళాపరమైన విభాగాలలో పోటీపడుతూ తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రముఖంగా, బోనాల నేపథ్యంలో నిర్వహించిన వేషధారణ, జానపద నృత్యాలు, పాటల పోటీలు వీనుల విందుగా సాగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ థామస్ కుట్టి రంబన్, కరస్పాండెంట్ అలెక్స్ డి మార్టిన్, ప్రిన్సిపాల్ ఆంటోనీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# కల్తీని అరికట్టలేక కల్లుపై నిషేధమా

కమీషన్ల కక్కుర్తితో ప్రకృతి పానీయాన్ని విషం చేస్తున్నారు: గౌడ కులహకుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రేనట్ల మల్లేష్ గౌడ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి కూకట్‌పల్లి కల్తీ కల్లు జరిగిన ఘటనపై విచారణ చేసి కఠినమైన చర్యలు తీసుకోండి, కానీ హైదరాబాద్ మొత్తానికి కల్తీ కల్లు అని నిషేధించడం సరైన పద్ధతి కాదని గౌడ కుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రేనట్ల మల్లేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మొయినాబాద్ మండల కేంద్రంలో శనివారం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సిద్ధాంతి నర్సింలు గౌడ్ మనబాద్ మండల గౌడ సంఘం అధ్యక్షులు బసవపురం ఆంజనేయులు గౌడ్ తో కలిసి రాష్ట్ర అధ్యక్షులు రేనట్ల మల్లేష్ గౌడ్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాద్‌తో పాటు ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న అన్ని కల్లు గీత సంఘాలు, టీఎఫ్‌టీలను రద్దు చేసి వాటి పరిధిలో కొనసాగుతున్న కల్లు దుకాణాలను ఎత్తేసేందుకు బుధవారం ఆబ్కారీ, పోలీస్ ఉన్నతాధికారులు, మంత్రులు, ప్రభుత్వ పెద్దల సమావేశంలో చర్చించినట్టు సమాచారం అందిందన్నారు. మూడు జిల్లాల పరిధిలో 454 దుకాణాలకు మూత పడితే, చాలా మంది గౌడులు వారి జీవన ఉపాధి కోల్పోవడం జరుగుతుంది. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి లేదంటే, పెద్ద ఎత్తున మాకు న్యాయం జరిగేదాకా పోరాడుతాం అని హెచ్చరించారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం, వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు హైదరాబాదులో కల్లు కాంపౌండ్లను రద్దు చేయడం జరిగింది. ప్రభుత్వం కోల్పోయారు. బిఆర్ఎస్ సర్కార్ తెలంగాణ సీఎం కెసిఆర్ వచ్చిన తర్వాత తిరిగి కల్లు కాంపౌండ్ లో హైదరాబాదులో ఓపెన్ చేయడం జరిగింది. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గతంలో చేసినట్టు ఇప్పుడు కల్లు కాంపౌండ్లను రద్దు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ సర్కార్ వెనక్కి తీసుకోవాలని వారు కోరారు. గౌడుల కులవృత్తిని అభివృద్ధిపరిచే విధంగా ఆలోచన చేయాలని మొరపెట్టుకున్నారు. కులవృత్తి కల్లు కాంపౌండ్లను రద్దు చేయాలని చూస్తే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. గల్లి నుంచి ఢిల్లీ వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో చిలుకూరి గౌడ సంఘం ప్రెసిడెంట్ సుభాష్ గౌడ్, ఎన్కేపల్లి సత్యనారాయణ గౌడ్, నక్కలపల్లి నరసింహ గౌడ్, కౌకుంట్ల మల్లేష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, సుధాకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బస్వరాజు గౌడ్, మహిపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విధులకు హాజరు కానీ పశు ఆరోగ్య ఉపకేంద్రం జేవిఓ పై చర్యలు తీసుకోవాలి





జూలై 19 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని పారుపల్లి గ్రామంలో సమయ పాలన పాటించకుండా వరుసగా విధులకు గైర్హాజరు అవుతున్న పారుపల్లి జేవిఓపై శాఖాపరమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని,జిఎం పిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,శనివారం ఉదయం 11గంటలకు ఆత్మకూరు(ఎం) మండల పరిధిలోని పారుపల్లి పశు ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించగా తాళం వేసి ఉండడం పరిపాటిగా మారింది,ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వరుసగా విధులకు గైర్హాజరు అవుతున్న తీరును నిరసిస్తూపారుపల్లి జెవివోపై చర్యలు తీసుకోవాలని, జిఎంపిఎస్ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల తహాశీల్దార్ కార్యాలయం ముందు జూన్ 24న ధర్నా నిర్వహించి డిప్యూటీ తహాశీల్దారుకు మెమోరాండం అందజేయడం జరిగింది ,అనంతరం సమస్యను,జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకెళ్ళినా ఏలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు,ఒక వైపు గత ఎనిమిది నెలలుగా ప్రభుత్వం నుండి మందుల సరఫరా నిలిచిపోగా జిల్లాలో కొందరు వెటర్నరీ డాక్టర్లు సమయపాలన పాటించక తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,పశు సంవర్ధకశాఖ ఉన్నతాధికారులు స్పందించి, వెంటనే ప్రాథమిక దర్యాప్తు నిర్వహించి విధులకు వరుసగా గైర్హాజరు అవుతున్న వెటర్నరీ డాక్టర్ పై శాఖాపరమైన క్రమశిక్షణా చర్యలు తీసుకుని ప్రజలకు,రైతులకు న్యాయం చేయవలసిందిగా కోరారు,




# శంకర్‌పల్లి రేవతి హై స్కూల్ లో గ్రీన్ కలర్ డే వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మునిసిపల్ పరిధిలోని రేవతి హై స్కూల్ లో గ్రీన్ కలర్ డే వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ విద్యార్థిని, విద్యార్థులకు 1000 మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం కరస్పాండెంట్ మాట్లాడుతూ మొక్కలను ప్రతి ఒక్కరూ నాటి నీరు పోయాలని సూచించారు. మొక్కలను నాటడమే కాదు వాటి ఎదుగుదలకు కూడా పాటుపడాలని పేర్కొన్నారు. పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని, మొక్కలను పెంచడం ద్వారా ప్రకృతి ఆహ్లాదకరంగా, రమణీయంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ పావని, జోష్ణశ్రీ, ఇన్చార్జ్ అర్చన, సాంబశివరావు, కాశి రావు, ఉపాధ్యాయులు ఉన్నారు.



# ఘనంగా బోనాల జాతర మరియు గోరింటాకు వేడుకలు

మన సాక్షి గొంతుక కోరుట్ల జులై 19: కోరుట్ల పట్టణం లోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో బోనాల జాతర ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి.లిటిల్ ఫ్లవర్ స్కూల్ వ్యవస్థాపకులు తుమ్మనపల్లి సత్యనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసిన విద్యార్థులు బోనాలతో సందడి చేసారు.పోత రాజుల విన్యాసాలు చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి అనంతరం మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినిలు గోరింటాకు సంబురాలు నిర్వహించుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ తుమ్మనపల్లి మనోజ్ కుమార్, ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్ , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సేవే లక్ష్యంగా రాజకీయాలలో దూసుకు వెళ్తున్న గట్టుపల్లి రవీందర్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:తేనెపల్లి గ్రామ ప్రజలు సర్పంచ్ గా ఆశీర్వదిస్తే ఐదేళ్లలో అభివృద్ధి చేసి చూపిస్తా.....తానొక్కడే విరివిగా ధనం సంపాదించుకోవాలి తన కుటుంబం మాత్రమే బాగుండాలి అనుకునే నేటి సమాజంలో తన సొంత గ్రామం కోసం అహర్నిశలు కష్టపడుతూ గ్రామ బాగు కోసం ఏదో ఒకటి చేయాలనే తపనతో ఉండేవారు చాలా అరుదుగా ఉంటారు.అలాంటి వారిలో నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం తేనెపల్లి గ్రామానికి చెందిన గట్టుపల్లి రవీందర్ రెడ్డి ముందంజలో ఉన్నారు. రవీందర్ రెడ్డి చిన్నప్పటినుంచి సామాన్య వ్యవసాయ కుటుంబంలో పుట్టి పెరిగి చిన్నప్పుడు ఎన్నో ఇబ్బందులను ఒడిదుడుకులను ఎదుర్కొని తాను పెద్ద అయిన తర్వాత సొంతంగా ఒక వ్యాపారం చేయాలనేటువంటి దృఢ నిశ్చయంతో బిల్డర్ గా తన జీవితాన్ని ప్రారంభించి నేడు సమాజంలో అందరూ చర్చించుకునే విధంగా గొప్ప స్థాయికి ఎదిగాడు. ఆ తర్వాత తన సంపాదన తనకుందులే సమాజం గురించి నాకెందుకు అనేటువంటి ఆలోచన లేకుండా తేనెపల్లి గ్రామ అభివృద్ధి కోసం ఏదో ఒకటి చేయాలని పలు సేవా కార్యక్రమాలు రవీందర్ రెడ్డి నిర్వహిస్తూ వచ్చాడు. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జై వీ రెడ్డి ఎంపీ రఘువీర్ రెడ్డి సేవాస్ఫూర్తితో అదే క్రమంలో తేనెపల్లి గ్రామంలో తన సొంత ఖర్చుతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాడు. అదేవిధంగా గ్రామస్తులు ఇతర గ్రామాల ప్రజలు బస్సు కోసం నిరీక్షణ చేసే సమయంలో ఇబ్బంది పడుతున్నారనే విషయాన్ని గ్రహించి మరియు గ్రామంలోని ప్రతి వీధిలో పెద్ద మనుషులు కూర్చునేందుకు తన సొంత ఖర్చుతో 50 సిమెంటు బెంచీలను ఏర్పాటు చేయించాడు.అదే స్ఫూర్తితో తన సొంత గ్రామమైన తేనెపల్లి గ్రామంలో ఆపదలో ఉన్న ఏ కుటుంబానికైనా అండగా నేనున్నానని పలు సందర్భాలలో ఆర్థిక సహాయాలు అందజేస్తూ ప్రజాసేవకై అడుగులు వేస్తూ ముందుకు వెళుతున్న ఉపకారశీలి గట్టుపల్లి రవీందర్ రెడ్డి.గత కొన్ని సంవత్సరాలుగా తేనేపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబాలకు విద్యా, వైద్యం మరియు శుభకార్యాలకు వినాయక నవరాత్రి ఉత్సవాలకు విరాళాలు అందజేశారు.ఈ ఉత్సవాల సమయంలో అన్న ప్రసాద వితరణ కూడా చేసి ఎంతోమందికి ఆపద సమయంలో ఆర్థిక సహాయాలు అందజేసి ఆపద్బాంధవుడిగా నిలుస్తున్నారు గట్టుపల్లి రవీందర్ రెడ్డి.తనకున్న దాంట్లోనే ప్రజలకు సేవ చేస్తూ తనకంటూ ఒక బ్రాండ్ ను ఏర్పాటు చేసుకుంటున్నాడు తేనేపల్లి గ్రామానికి చెందిన గట్టుపల్లి రవీందర్ రెడ్డి ఇప్పటికే ప్రజాక్షేత్రంలో ఉన్నారు అడిగినవారికి ఆలోచించకుండా మరుక్షణమే ఆర్థిక సహాయాలను అందజేస్తున్నారు.కల్మషం లేని ఆయన మనసు ప్రజలకు రక్షణగా నిలుస్తుంది అనడంలో ఏమాత్రం సందేహం లేదని చెప్పుకోవాలి. రవీందర్ రెడ్డి ఒక బ్రాండ్ అని చెప్పడం తక్కువే ఖర్చుకైనా సేవకైనా ఆయనతో ఎవరు సరిలేరని చెప్పాలి.యువ నాయకుడికి అడుగడుగునా నీరాజనాలు తన సంపాదన మొత్తం ప్రజల అభివృద్ధికి సొంతమని చెప్పడం ఆయన సేవా మనసే అని అనుకోవచ్చు.




# డిగ్రీ ఫలితాలలో రామకృష్ణ విద్యార్థుల విజయకేతనం

మన సాక్షి గొంతుక కోరుట్ల జులై 19: శాతవాహన యూనివర్సిటీ శుక్రవారం సాయంత్రం ప్రకటించిన డిగ్రీ రెండవ, నాలుగవ ,ఆరవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో కోరుట్ల రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు.బాలే దివ్య బీ జెడ్ సి లో 9.31జిపిఏ, గెల్లే కావ్య బీకాం లో 9.15 జిపిఏ, రాచర్ల శైలజ బీ జెడ్ సి లో 9.15 జిపిఏ, గొల్లపల్లి భావన బి జెడ్ సి లో 9.06 జిపిఏ, అసిమా నిషాత్ బీ జెడ్ సి లో 9.02 జిపిఏ, చేపూరి శ్రీవల్లి ఎం ఎస్ టి డి ఎస్ లో 8.99 జిపిఏ, రాజ్ పురోహిత్ నికిత బీకాం లో 8.9 జిపిఏ , చెన్నూరి కృష్ణవేణి బి జెడ్ సి లో 8.9 జిపిఏ , కూన పెల్లి మౌనిక ఎంపీసీఎస్ లో 8.89 జి పి ఏ, అతికేం విష్ణువర్ధన్ బీ జెడ్ సి లో 8.69 జిపిఏ ఎనుగందుల వైష్ణవి బీబీఏలో 8.68 జిపిఏ ,చొక్క ల స్నేహిత బీకాంలో 8.68, కల్లెడ అఖిల ఎంపీసీఎస్ లో 8.61 జిపిఏ ,తోట రచన ఎంపీసీఎస్ లో 8.54 జీపీఏ, బాద నవీన బీకాం లో 8.54 జిపిఏ సాధించి యూనివర్సిటీ లోనే అత్యుత్తమ స్థానంలో నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్ గాడి పెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్ మరియు అధ్యాపక బృందం అభినందించారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఆదిభట్ల మున్సిపాలిటీ



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఆదిభట్ల: రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని మంగళపల్లి పటేల్ గూడాకు చెందిన సాహెబ్ గుడా భాచయ్య తండ్రి బాలయ్యకు తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో మర్రి నిరంజన్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ 37వేల రూపాయల చెక్కును శనివారం మర్రి నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సమ్ రెడ్డి మహిపాల్ రెడ్డి, లబ్ధిదారుడు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 20 జూలై 2025



రైల్వే మంత్రికి వినతి పత్రం అందించిన శంకర్‌పల్లి

# మాజీ ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శనివారం శంకరపల్లి రైల్వే స్టేషన్ ను సందర్శించిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఫతేపూర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి కింద వర్షపు నీరు నిలబడి రాకపోకలకు ఇబ్బంది అవుతుందని, వర్షపు నీరు వెళ్లేందుకు కాలువ నిర్మించేందుకు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా రైల్వే పట్టాల ఆవల ఫతేపూర్ గ్రామస్తుల భూములు ఉన్నందున వారు వ్యవసాయం చేసుకునేందుకు పట్టాల మీదుగా వెళ్లాల్సి వస్తోంది. పాత రైల్వే గేటు మూసివేసినందున రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉందని 20 అడుగుల మేర రోడ్డు కోసం అనుమతించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా పాత మూసి వాగుపై వంతెన కూలిపోయినందున రైల్వే పట్టాల ఆవల స్మశాన వాటిక ఉన్నందున ఎవరైనా మరణిస్తే అక్కడికి వెళ్లాలన్నా వంతెన దాటి వెళ్లాల్సి వస్తుందని ఆ వంతెన ప్రస్తుతం కూలిపోయినందున అత్యవసర పరిస్థితుల్లో స్మశాన వాటికకు వెళ్లేందుకు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించి పరిశీలించి నిర్ణయం తీసుకుంటానని చెప్పినట్లు మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి తెలిపారు.



## మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది ప్రకాష్ గౌడ్

**మహిళా సంఘాలకు రూ. 90 లక్షల చెక్కుల పంపిణీ**

**వడ్డీ లేని రుణాలు, స్వయం ఉపాధికి అవకాశం**

**షాపూర్ గ్రామంలో మహిళా వారోత్సవాలు ఘనంగా నిర్వహణ**

రాజేంద్రనగర్, జూలై 19 (మన సాక్షి గొంతుక):రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ మండలం షాపూర్ గ్రామంలో మహిళా వారోత్సవాలు ఎస్వీఆర్ గార్డెన్స్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ"రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని వడ్డీ లేని రుణాలు, పావలావడ్డీ పథకాల కింద రూ. 340 కోట్లు విడుదల చేసింది. అందులో శంషాబాద్ మండలానికి రూ. 90 లక్షల చెక్కులు మహిళా సంఘాలకు అందజేశాం," అని తెలిపారు.మహిళలు ఆర్థికంగా బలపడితేనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ నిధులను సద్వినియోగం చేసుకొని, స్వయం ఉపాధిని అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీవో జోజప్ప, డీపీఎం జయశ్రీ, మండల స్పెషల్ ఆఫీసర్ ఉల్లాస్, ఎంపీడీవో మున్ని, మాజీ జెడ్పిటీసీ నీరటి తన్వి రాజు ముదిరాజ్, మండల పార్టీ సీనియర్ నాయకులు చంద్రా రెడ్డి, కో-ఆపరేటివ్ చైర్మన్లు శ్రావణ్ కుమార్ గౌడ్, దవణాకర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనెగొని శ్రీకాంత్ గౌడ్, మహేందర్ ముదిరాజ్, కోటేశ్వర్ గౌడ్, గుడాల కృష్ణయ్య గౌడ్, కొడావత్ రవీందర్ నాయక్, సతీష్ యాదవ్, రమేష్ యాదవ్, ఉదయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు హాజరయ్యారు.

## మందకృష్ణ మాదిగ ని మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టు భాస్కర్ కుటుంబం.



మన సాక్షి గొంతిక గద్వాల్ ప్రతినిధి జులై 19 విజయభాస్కర్జోగులాంబ గద్వాల జిల్లాకు వచ్చిన మందకృష్ణ మాదిగ అన్న గారిని మర్యాదపూర్వకంగా కలిసి, కొన్ని ఉద్యమాల యోగక్షేమాలు తెలుసుకొని, నేడు గద్వాలకు వచ్చిన పెన్షన్ దార్లపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను నేడు సన్నక సమావేశంలో మాట్లాడడం చాలా సంతోషకరమని ఆయనని ఆ లింగనం చేసుకొని ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంగరంగ వైభవంగా బోనాల పండుగ సంబరాలు.

పాఠశాలను సందర్శించిన మందకృష్ణ మాదిగ బోనమెత్తిన ఉపాధ్యాయురాళ్ళు ,విద్యార్థినీల అందరినీ ఆకట్టుకున్న పోతురాజుల వేషం





మనస్సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి జులై 19 విజయభాస్కర్గద్వాల జిల్లా కేంద్రంలో సరస్వతి టాలెంట్ హైస్కూల్ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో బోనాల పండుగ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోతురాజు వేషంతో విద్యార్థులు ఆకట్టుకున్నాడు. బోనాల పండుగ తెలంగాణలో హిందువులు ప్రత్యేక పండుగగా జరుపుకుంటారు ప్రతి సంవత్సరం జూలై ఆషాడ మాసంలో నిర్వహించే బోనాలకు ఎంతో ప్రత్యేకత ఉంది, ఆ ప్రత్యేకతను విద్యార్థులకు వివరిస్తూ ఉపాధ్యాయులు విద్యార్థులతో కలసి బోనాల పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది అమ్మవారి పాటలతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. పాఠశాల యజమాన్యం ఆహ్వానం మేరకు బోనాల పండుగ సందర్భంగా స్కూల్ కు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ విచ్చేశారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగకు విద్యార్థి, విద్యార్థనీలు ఉపాధ్యాయునిలు, ఉపాధ్యాయిలు ఘనంగా పూలతో ఆహ్వానించి పాఠశాల తరుపున పాఠశాల కరెస్పాండెంట్ మకం బీచుపల్లి శాలువతో సత్కరించారు, మందకృష్ణ మాదిగ పాఠశాల విద్యార్థులనుద్దేశించి విద్యార్థులందరూ కులమత బేధాలు లేకుండా అందరూ సమానంగా ఉండాలని బాగా చదువుకొని మీరు చదువుకున్న పాఠశాలకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు సూచించారు అలాగే సందర్శించి విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడిన తర్వాత స్కూల్ యజమాన్యాన్ని అభినందించి సంతోషాన్ని వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా కరెస్పాండెంట్ బీచుపల్లి మాట్లాడుతూ.మందకృష్ణ మాదిగ మాటలకు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ పాఠశాలలో విద్యార్థులతో కలిసి బోనాల పండుగ జరుపుకోవడం తమకెంతో సంతోషంగా ఉందని దాంతో పాటుగా పండుగ విశిష్టత ను విద్యార్థులకు తెలియజేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాచాల వెంకటయ్య, పాఠశాల ఇన్చార్జీలు వెకటకృష్ణ రెడ్డి, శేషాచారి తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ లివింగ్, బోనాల సంబరాలతో చైతన్య విద్యార్థుల్లో చైతన్యం

**మొక్కలు నాటే కార్యక్రమం ర్యాలీతో మొక్కల పరిరక్షణకు సందేశం**

**బోనాల సంప్రదాయాన్ని ప్రదర్శించిన విద్యార్థులు సమాజంలో అవగాహన అవసరం: డాక్టర్ సజీలా పర్వీన్**






జడ్చర్ల, జూలై 19 (ప్రజా గొంతుక):శ్రీ చైతన్య టెక్నో స్కూల్ వారు ప్రతి నెల నిర్వహించే స్మార్ట్ లివింగ్ కార్యక్రమం ఈ నెలా మొక్కలు నాటే కార్యక్రమంతో విశేషంగా కొనసాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై నినాదాలతో పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థుల ఉత్సాహం, చైతన్యం స్థానికులను ఆకట్టుకుంది.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ సజీలా పర్వీన్ మాట్లాడుతూ"సామాజిక బాధ్యత కలిగిన పౌరులుగా విద్యార్థులు ఎదగాలంటే ఇలాంటి కార్యక్రమాలే బలంగా మారతాయి" అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం యొక్క సాంప్రదాయ బోనాల పండుగకు సంబంధించి పాఠశాల పరిధిలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ బోనాల ఉత్సవాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఏజిఎం భాస్కర్ రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ "ఈ తరహా కార్యక్రమాలు పిల్లల్లో సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయి" అని అన్నారు. కోఆర్డినేటర్ రఘుబాబు మాట్లాడుతూ %-% "ఇది విద్యతో పాటు సాంస్కృతిక విలువల పరిరక్షణకు కూడా మార్గం" అని పేర్కొన్నారు.ఈ ఉత్సాహభరిత కార్యక్రమంలో పాఠశాల డీన్ విజయవర్ధన్ రెడ్డి, పీఈటీలు రాము, స్వామి, శ్రీకాంత్, సి బ్యాచ్ ఇంచార్జ్ స్రవంతి, ఉపాధ్యాయులు మర్రెడ్డి, సాకేత, ప్రవీణ్, జయప్రకాశ్, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, శ్రీవాణి, సుస్మిత, ఉమారాణి, నౌషిన్, జ్యోతి, షాహిన్, జోఫిషా, భాగ్యలక్ష్మి, కైసర్ తదితరులు పాల్గొన్నారు.

# 10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేసిన మల్దకల్ ఎస్సై




మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి జులై 19 విజయ భాస్కర్శనివారం మల్దకల్ మండలం బిజ్వారం గ్రామానికి చెందిన వృద్ధ్యాప దంపతులు కర్రెన్న సవారమ్మ,వారి మనవరాలు విద్యార్థిని శృతి అనారోగ్య కారణంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న సందర్భాన్ని ఆశావర్కర్ ఎస్.కాంతమ్మ,జర్నలిస్ట్ ఎస్.తిరుమలేష్ ద్వారా తెలుసుకున్న మల్దకల్ ఎస్ఐ.నంధీకర్,బిజ్వారం గ్రామంలోని కర్రెన్న,సవారమ్మ నివాసానికి చేరుకొని మానవత్వంతో స్పందించి నెల రోజులపాటు అవసరమయ్యే నిత్యవసర సరుకులను అందించి వీరి ఆస్పత్రుల ఖర్చుల నిమిత్తమై 10 వేల రూపాయలను నేరుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ.నంధీకర్ మాట్లాడుతూ.... కర్రెన్న,సవారమ్మ దంపతులు వారి మనవరాలు శృతి అనారోగ్యం, ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని మీడియా ద్వారా తెలుసుకొని నా వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశామని అన్నారు.సమాజంలో ఇలాంటి నిరుపేదరికంలో ఉన్నవారికి మన వంతుగా సహాయం అందిస్తే మనోధైర్యంతో పాటు గొప్ప భరోసా ఇచ్చిన వాళ్ళం అవుతామని అన్నారు.ఈ సందర్భంలో కానిస్టేబుల్ తిప్పారెడ్డి,లక్ష్మన్న, హెూంగార్డు మురళి, సామాజిక కార్యకర్తలు బిజ్వారం ఎస్.తిమ్మోతి,ఎస్.కర్రెన్న,ఎస్.యువరాజ్ తదితరులు ఉన్నారు

# కొలువుల కల్పవల్లిగా విలసిల్లుతున్న జ్ఞాన సరస్వతి ఆలయం

**మొదటి నెల వేతనాన్ని 68 వేల రూపాయలు సమర్పించిన ప్రభాత్ కిరణ్**

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:





యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి లో వెలసిన కొలువుల కల్పవల్లి గా జ్ఞాన సరస్వతి ఆలయం.నజ్దిక్ సింగారం గ్రామానికి చెందిన చింతపల్లి మంజుల రాంరెడ్డి కుమారుడు ప్రభాత్ కిరణ్, పట్టుదలతో చదివి అమ్మవారి అనుగ్రహం తోడై ఇన్ఫోసిస్ లో సాఫ్ట్ వేర్ ఇంజినీర్ గా ఉద్యోగం పొంది కుటుంబ సభ్యుల సంపూర్ణ మద్దతుతో వినమ్రతతో, కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని మొక్కు తీర్చుకుంటూ, మొదటి నెల వేతనాన్ని 68 వేల రూపాయలు ఆలయ అభివృద్ధి కోసం జ్ఞాన సరస్వతి ఫౌండేషన్ చైర్మన్ సదా వెంకట్ రెడ్డి , ఫౌండేషన్ సభ్యులకు అందజేశారు. తదనంతరం ఫౌండేషన్ చైర్మన్ సదా వెంకటరెడ్డి మాట్లాడుతూ. ప్రభాత్ కిరణ్ జీవితంలో ఇంకా ఉన్నత స్థాయికి ఎదిగి కీర్తి మంతుడు కావాలని కోరి, మొదటి నెల వేతనాన్ని ఆలయానికి సమర్పించిన ప్రభాత్ కిరణ్ కు జ్ఞాన సరస్వతి ఫౌండేషన్ ద్వారా శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాఘవేంద్ర శర్మ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# వృద్ధుల ఫిర్యాదులపై విచారణ

జగిత్యాల,జిల్లా గొల్లపెల్లి మండలం మన సాక్షి గొంతుక 19 జులై
(గంగాధర మధుసూదన్)



వయో వృద్ధులను నిరాదరిస్తున్న కుమారులపై వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కు వివిధ గ్రామాల వృద్ధులు ఫిర్యాదులు చేశారు. ఈ మేరకు ఆర్డీవో అదేశాల మేరకు శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఏ.ఓ.రవికాంత్ విచారణలు నిర్వహించారు.గొల్లపెల్లి మండలం వెంగళాపూర్ గ్రామానికి చెందిన సింగం లక్ష్మీ,అదే మండలంకు చెందిన నందిపల్లె గ్రామానికి చెందిన పుప్పాల రామవ్వ,జగిత్యాల పట్టణములోని వంజరివాడకు చెందిన తుదుగేని శారద, మంచినీళ్ల బావి వాడ కు చెందిన రాయిల్ల మల్లయ్యల తదితర ,వివిధ మండలాల గ్రామాల ఫిర్యాదు దారుల కుమారులను,కూతుర్లను,కోడళ్లను,అల్లుళ్ళను , మనుమలను,మనుమ రాళ్లను విచారించారు. విచారణలకు ముందుగా వృద్ధులైన తల్లిదండ్రులను పోషించకుండా నిర్లక్ష్యం చేస్తున్న వారి కుమారులకు,కోడళ్లకు,కూతుర్లకు,అల్లుళ్ళకు 2007 సంరక్షణ చట్టం,నియమావళి 2011 , సెక్షన్ 24 పై సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కౌన్సిలింగ్ చేశారు.ఆ తల్లిదండ్రుల పక్షాన సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ వాదనలు వినిపిస్తూ వారికి వృద్ధుల సంరక్షణ చట్టం కింద న్యాయం చేయాలని కోరారు. జగిత్యాల మండలం ధర్మారం గ్రామానికి చెందిన దండిగే లక్ష్మీ అనే వృద్ధ తల్లిని,తండ్రి బాలమల్లు ను పోషించకుండా కొడుతూ,చంపుతనని బెదిరింపులకి గురిచేస్తున్న వారి పెద్ద కొడుకు పై జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్లో సెక్షన్ 24 ప్రకారము ఎఫ్.ఐ.ఆర్.నెంబర్.340/2024 తేదీ.29-7-2024 ద్వారా క్రిమినల్ కేసు నమోదు అయిందని,అలాగే జగిత్యాల ,కోరుట్ల,మెట్ పల్లి డివిజన్లలో కుమారులకు6 మాసాల జైలు శిక్షతో పాటు జరిమాన ఆర్డీవో లు విధించిన విషయాన్ని వివరిస్తూ హరి ఆశోక్ కుమార్ ఆ కొడుకులకు,కోడళ్లకు,కూతుర్లకు,మనుమలకు కౌన్సి లింగ్ నిర్వహించారు. విచారణకు హాజరు కాని వారిపై చట్టపర చర్యలు ఉంటాయని ఏ.ఓ.రవికాంత్ హెచ్చరించారు. .ఈ విచారణలో తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, వృద్ధుల సంరక్షణ విభాగం సహాయకురాలు పద్మజ ,తదితరులున్నారు.

# మహిళా సాధికారతకు జడ్చర్లనుంచేనూతన యాత్ర

## “మీకు తమ్ముడిగా ఎప్పటికీ అండగా ఉంటాను” ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిబస్సులు, క్యాంటీన్లు, సౌర విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకుల పథకాలతో మహిళలకు ఆర్థిక స్థిరత్వం

జడ్చర్ల, జూలై 19(మన సాక్షి గొంతుక):



మహిళల ఆర్థిక బలోపేతానికి అంకితంగా నిర్వహించిన “ఇందిరా మహిళా శక్తి విజయోత్సవం” శనివారం జడ్చర్ల పట్టణంలో ఉత్సాహంగా జరిగింది.ఈ కార్యక్రమానికి మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కోత్వాల్, శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మహిళా సంఘాలకు మొత్తం రూ.3.36 కోట్ల విలువైన వడ్డీలేని రుణాల చెక్కులు పంపిణీ చేశారు. అందులో భాగంగా:బస్సుల అద్దెకు: రూ.1.38 కోట్లు,లోన్ బీమా (బలహీన మహిళల కోసం): రూ.18.23 లక్షలు,ప్రమాద బీమా: రూ.30 లక్షలు,బ్యాంకు లింకేజ్ (%ాూ+%ల కోసం): రూ.16.50 కోట్లుఅలాగే మైనారిటీ మహిళల ఉపాధికి సహాయంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మహిళల స్వయం ఉపాధికి అవకాశం కల్పించేందుకు ఇది బలమైన చరిత్రాత్మక అడుగుగా భాసించిందని అధికారులు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ “మహిళల అభివృద్ధి లేకుండా సమాజ అభివృద్ధి సాధ్యపడదు. మహిళా సాధికారతకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. మీకు తమ్ముడిగా ఎప్పటికీ అండగా నిలుస్తాను,” అని స్పష్టం చేశారు.అలాగే “జడ్చర్లను అభివృద్ధిలో అగ్రస్థానానికి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం,” అని పేర్కొన్నారు.ప్రత్యేకంగా మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు:?? ఇంద్ర శక్తి క్యాంటీన్లు?? సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు?? పెట్రోల్ బంకులుఈ పథకాలు మహిళలకు ఆర్థికంగా స్వావలంబనను కల్పించి, వారి జీవితాల్లో వెలుగు నింపనున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి, కౌన్సిలర్లు, మార్కెట్ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీ విజయకేతనం ఎగురబోతుంది

## మోడీ పాలనపై ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారు డా. కె. లక్ష్మణ్

## స్థానికసంస్థల ఎన్నికల్లో చారిత్రాత్మక విజయం సాధించాలన్నది బీజేపీలక్ష్యం

శంషాబాద్, జూలై 19 (మన సాక్షి గొంతుక న్యూస్):



రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) విజయ కేతనం ఎగురబోసేందుకు సిద్ధంగా ఉందని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్ వెల్లడించారు. శనివారం శంషాబాద్‌లో జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి ఎన్నికల కార్యశాల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు.“కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలే మాటలు అయ్యాయి. అధికారంలోకి వచ్చిన అనంతరం ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు. ప్రజల ఆశలు మరోసారి నరేంద్ర మోడీ పాలనపైనే ఉన్నాయి,” అని లక్ష్మణ్ స్పష్టం చేశారు.“బీజేపీ సిద్ధాంతాలపై నమ్మకంతో నిలబడిన పార్టీ. దేశవ్యాప్తంగా 40 ఏళ్లుగా బూత్ స్థాయి నుంచి ఎదిగిన పార్టీ ఇది. కార్యకర్తల త్యాగాల వల్లే పార్టీ ఈ స్థాయికి వచ్చింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం కోసం ప్రతి ఒక్క కార్యకర్త గ్రామ స్థాయిలో కేంద్ర పథకాలను ప్రజలకు చేరవేయాలి,” అని ఆయన సూచించారు.“బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తిరస్కారం తెలిపారు. కాంగ్రెస్‌పై ప్రజల్లో మళ్లీ నిరాశ పెరిగుతోంది. ఇది బీజేపీకి చారిత్రాత్మక అవకాశంగా మారుతోంది. ప్రతి ఒక్కరు కలసికట్టుగా కృషి చేస్తే, ఈ సారి బీజేపీ కేటాయించిన చోట్లే కాదు ు ఊహించని చోట్లా కూడా జెండా ఎగురుతుంది,” అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే రత్నం, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, పాపా రావు, యువమోర్చా నేత సెవెళ్ల మహేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, భూపాల చారి తదితరులు పాల్గొన్నారు.అనంతరం షాద్‌నగర్ నియోజకవర్గం నేతలు డా. లక్ష్మణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సమావేశంలో మోటే శ్రీనివాస్, లష్కర్ నాయక్ మండల అధ్యక్షులు పిట్టల సురేష్, అరవింద్ చారి, లక్ష్మీకాంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఎదిర రాజు, రొళ్ళ రఘురామ్ గౌడ్, బోయ కుర్మయ్య, ప్రశాంత్ ముదిరాజ్ తదితరులు హాజరయ్యారు.

# ఫరూక్‌నగర్‌లో వెల్‌జర్ల పాఠశాలకుప్రజల ఆదరణ

మండలంలో ప్రథమస్థానంలో నిలిచిన ప్రాథమిక పాఠశాల సమస్యలపరిష్కారానికి నిబద్ధతగా ఉంటా: ఎంఈఓ మనోహర్

?? ఫరూక్‌నగర్, జూలై 19(మన సాక్షి గొంతుక ప్రతినిధి):




షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఫరూక్‌నగర్ మండలంలో వెల్‌జర్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి ఎంఈఓ మనోహర్ గారు అంకితభావంతో ముందుకు వస్తున్నట్లు తెలియజేశారు. ఈరోజు జరిగిన పేరెంట్స్ మీటింగ్‌కు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన, పాఠశాల ప్రగతిని కొనియాడుతూ ముఖ్యమైన హామీలు ఇచ్చారు.“వెల్‌జర్ల పాఠశాలకు చరిత్ర ఉంది. ఇప్పుడు అదే చరిత్ర తిరిగి వెలుగులోకి వస్తోంది. ఫరూక్‌నగర్ మండలంలో విద్యార్థుల అత్యధిక చేరికలతో ఇది ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహాయం చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటాను. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రతి విద్యా అవకాశాన్ని మెరుగుపరుస్తాను” అని ఆయన చెప్పారు.అలాగే గ్రామ యువతను ఉద్దేశిస్తూ “ఇక్కడ చదువుకున్న యువకులు ఎంతోమంది ఉన్నారు. మీరు ప్రతిక్షణం విద్యారంగానికి తోడుగా నిలవాలి. మీరు అడిగే ప్రతి అభ్యర్థనకు నేను అండగా ఉంటాను,” అని స్పష్టంగా హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇమాన్యుయేల్, హైస్కూల్ హెడ్‌మాస్టర్ సుఖేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు దోడల వెంకటేశ్, ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయ బృందం, యువ నాయకులు పాత్లవత్ సంతోష్ నాయక్, తుప్పరి కుమార్, కావాలి రాధాకృష్ణ, తుప్పరి వెంకటేశ్, కావలి ప్రభు, కావలి వెంకటేశ్, కావలి యుగంధర్, దొడ్డి నరసింహులు, మన్మరి కిరణ్, మహేశ్వరం వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం ఆలిమ్‌కోద్వారా ఉపకరణాలు అందిస్తుంది

## సి.ఎం.ఓ కమ్యూనిటీ మొబలైజింగ్ ఆఫీసర్ బి వెంకటేష్

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:



ఇబ్రహీంపట్నం మండలంలో సమీపంలోని షేర్ గూడ గ్రామంలో ఇంటి వద్ద విద్యకు సంబంధించి జిల్లా సి ఎం ఓ కమ్యూనిటీ మొబలైజి%శీ%గ్ ఆఫీసర్ బి. వెంకటేష్ శనివారం సందర్శించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి సిఎంఓ మాట్లాడుతూ. దివ్యాంగ పిల్లలు కూడా నివాసానికి దగ్గరలో ఉన్న పాఠశాలలో చేర్పించి వారికి మధ్యాహ్న భోజనము, పాఠశాల యూనిఫామ్ ఇవ్వడం జరుగుతుందని, దానితోపాటు పాఠశాలకు వచ్చినట్లయితే ఎస్కార్ట్ అలయన్స్ కూడా మంజూరు చేయడం జరుగుతుంది. తల్లిదండ్రులతోపాటు ఈ పిల్లలను చాలా శ్రద్ధగా చూసుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉన్నదని తెలిపారు. ఇలాంటి పిల్లలను పాఠశాల వాతావరణంలో ఉంచినట్లయితే పిల్లల్లో కొంతవరకు ఉరట కలిగించిన వాళ్ళం అవుతామని తెలిపారు. దీని ద్వారా పిల్లల%శీ%దరిలో కలిసిన ఆనందంతో మానసిక ఉల్లాసంగా ఉండడానికి దోహద పడుతుందని తెలిపారు. దివ్యాంగ పిల్లలకు సంబంధించి ప్రభుత్వము చాలా పెద్ద మొత్తంలో బడ్జెట్ కేటాయించి భవిత సెంటర్ల ద్వారా దివ్యాంగ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని తెలిపారు. దివ్యంగా విద్యార్థులకు ప్రభుత్వం అలీమ్ కో క్యాంపు ద్వారా అసెస్మెంట్ చేసి వారికి కావలసిన ఉపకరణాలను అందిస్తున్నారు. ఇలాంటి అవకాశాన్ని మండలంలో ఉన్నటువంటి దివ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ పి రమేష్ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.




# పారిశుద్ధ కార్మికులకు ఉచిత వైద్య శిబిరం

## ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు, స్వయం ఉపాధి సంఘాల మహిళలకు స్మార్ట్ ఈషా హాస్పిటల్, సంరక్షణ హాస్పిటల్, ప్రభుత్వ హాస్పిటల్ సౌజన్యంతో ఉచితంగా హెల్త్ క్యాంప్, మహిళ సంఘాలు స్వయంగా తయారుచేసిన ప్రొడక్ట్స్ వస్తువుల షాప్స్ నిర్వహణ మేళా, ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పారిశుద్ధ కార్మికులకు బీపీ, షుగర్, ఇతర వ్యాధుల గూర్చి నిర్ధారించుకోవడం, చికిత్సలను బట్టి మందులు కూడా అందివ్వడం జరిగింది. ప్రతి ఒక్క పారిశుద్ధ కార్మికులకు ఒక కిట్ అందజేశారు. ఆ కిట్లలో వర్షాకాలం దృశ్య రైన్ కోట్, పరిశుభ్రంగా ఉండడానికి సబ్బులు ఇతర వస్తువులు అందించారు. అనంతరం వందలాదిమంది పారిశుద్ధ కార్మికులకు భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ వెంకటేశ్వర్లు, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది, ప్రణవ్ గౌడ్, సాయి కృష్ణ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, శివలింగం తదితరులు పాల్గొన్నారు.




# కార్మిక శాఖ మంత్రి చేతుల మీదుగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు

మన సాక్షి గొంతుక ప్రతినిధి:రామకృష్ణాపూర్, జూలై 19.

కార్మిక శాఖ మంత్రి చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి చేతుల మీదుగా మందమర్రి లోని సాయిమిత్ర గార్డెన్స్ లో క్యాతన్ పల్లి మున్సిపాలిటీ లో కొత్తగా శాంక్షన్ అయిన రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు విలేకర్ల సమావేశంలో తెలియజేశారు.ఈ సందర్భంగా టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి రఘునాథ రెడ్డి మాట్లాడుతూ....ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ, 500 రూపాయలకు గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంటు లాంటి పథకాల అమలుకు రేషన్ కార్డు ప్రామిణికమైనదిగా గుర్తించి అర్హులకు నూతన రేషన్ కార్డులు ఇచ్చే బృహత్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. వీటితో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సులువుగా అందించటం వీలవుతుందని పేర్కొన్నారు. క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో సుమారు 1500 కొత్త రేషన్ కార్డులు అప్రూవయ్యాయని, తొలి విడతగా సుమారు 650 నూతన రేషన్ కార్డులను సోమవారం కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి లబ్ధిదారులకు అందించడం జరుగుతుందన్నారు. క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలకు వివేక్ వెంకటస్వామి విశేషమైన కృషి చేస్తున్నారని కొనియాడారు. మున్సిపాలిటీలో ఎలాంటి సమస్యలు ఉన్న ఎమ్మెల్యే దృష్టికి,అధికారులు దృష్టికి తెలియజేసే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేస్తారని, తమ దృష్టికి తీసుకురావాల్సిందిగా పత్రిక విలేఖరులకు ఈ సందర్భంగా తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాండ్ల సమ్మయ్య, పుల్లూరి కళ్యణ్,గండి కుమార్ గౌడ్,కట్ల రమేష్,కుర్మ సురేందర్, సంఘ రవి, వెంకట్ రెడ్డి, వీరాస్వామి,రవీందర్, రామకృష్ణ,రాంసాయి,లచ్చులు, గుర్రంశ్రీనివాస్,నగేష్,కుర్మ సిద్దార్థ్, హరిప్రసాద్, భాస్కర్,తేజ, సాయి,మహిళా నాయకురాళ్లు పుష్ప, రాజేశ్వరి,సునీత తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 20 జూలై 2025

## శాంతి భద్రత అంశాలపై ప్రజలకు,

### విద్యార్థులకు అవగాహన కల్పించిన డీసీపీ సునీత రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:



శాంతి భద్రత అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన మహేశ్వరం జోన్ డీసీపీ సునీత రెడ్డి. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఆమె శనివారం సాయంత్రం పర్యటించారు. ఇబ్రహీంపట్నం బస్టాండ్ అలాగే సాగర్ ప్రధాన రహదారి వెంట వాణిజ్య సముదాయలను సందర్శించి అక్కడి పరిస్థితులను ప్రజలను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం.. ఆమె శాంతి భద్రత అంశాలపై వారికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవి రాజు, సీఐ మహేందర్ రెడ్డి, ఎస్ఐ లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ నంది

## వనపర్తి పాఠశాలలో వన మహోత్సవం




మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని పీఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ నంది వనపర్తి పాఠశాలలో శనివారం వన మహోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. వన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అటవీ శాఖ అధికారులు కస్న నాయక్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ , నరసింహ నాయక్, సెక్షన్ అధికారి హాజరై, పాఠశాల ఆవరణలో 200 మొక్కలు నాటారు. ప్రధానోపాధ్యాయులు వెంకట రామ శాస్త్రి, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, బీట్ ఆఫీసర్ గంగా రావు మహేందర్ , పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## నేడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేతుల మీదుగా త్రాగునీటి శుద్ధి కేంద్రం ప్రారంభం

కల్వకుర్తి నియోజకవర్గం గానుగట్టు తండాలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలఏర్పాటు

ఆదివారం ఉదయం 10 గంటలకు కార్యక్రమం

**కల్వకుర్తి, జూలై 19 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):**

నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ మండల గానుగట్టు తండాలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత త్రాగునీటి శుద్ధి కేంద్రాన్ని రేపు ఆదివారం ఉదయం ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఐక్యత ఫౌండేషన్ అధ్యక్షుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.?? గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణకు సహాయపడే ఉచిత త్రాగునీటి శుద్ధి కేంద్రం స్థానిక అవసరాలను తీర్చడంలో కీలకంగా మారనున్నది. బడుగు, బలహీన వర్గాల కోసం సేవలందించాలన్న సంకల్పంతో ఐక్యత ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని నిర్వాహకులు తెలిపారు.?? ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి ప్రింటు, దూరదర్శిని మాధ్యమ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయం కోరింది




## వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో (సీపీఐ ఎం) పార్టీ సత్తా చాటాలి

సీపీఐ ఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పిలుపు

**తిరుమలాయపాలెం మన సాక్షి గొంతుక న్యూస్**

రాబోయే ఎన్నికల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం ఐ అభ్యర్థులు చత్తాచాటాలని ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న సీపీఎం పార్టీ అభ్యర్థులను ప్రజల ఆదరించాలని నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్న పార్టీ సీపీఎం అని, సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పిలుపునిచ్చారు,తిరుమలాయపాలెం మండల కేంద్రంలో.ఉన్న గజ్జల వెంకటయ్య భవనం లో సీపీఎం మండల కార్యదర్శి వర్గ సమావేశం బింగి రమేష్, అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ. నిత్యం ప్రజ సమస్యల పరిష్కారం కోసం పోరాడే పార్టీ సీపీఎం .అన్నారు మండలంలో అన్ని గ్రామాలలో సీపీఎం పోటీ చేస్తున్నట్లు సీపీఎం పార్టీని ఆదరించాలని. ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు అట్లాగే వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ 26వ తారీకు మండల కేంద్రంలో జరుగుతుందని రైతు సంఘం మండల మహాసభలు జరుగుతున్నాయని ప్రజాసంఘాల మండల మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు నాగేశ్వరావు పద్మనాభుల సుధాకర్ రావు బింగి రమేష్ దాసరి మహేందర్ వేగినాటి మంగతాయి అంగిరేకుల నరసయ్య కొత్తపల్లి వెంకన్న కొమ్ము నాగేశ్వరరావు వెంకటేష్ దొడ్డలింగస్వామి మండల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఇబ్రహీంపట్నంలో సిఐటియు పోరాట ఫలితంగా మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంపు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:**

ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్మికులు గత ఐదు సంవత్సరాల నుండి ఇబ్రహీంపట్నంలో కొత్తగా పనిచేస్తున్న 43 మందికి కార్మికులకు 15వేల 600 వేతనం పెరిగింది.ఈసందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డికి సన్మానం చేశారు. ఐదు సంవత్సరాల నుండి 9వేల వేల వేతనంతో పనిచేశారు. గత ఒక్క సంవత్సరం నుండి 10వేల రూపాయలుగా వేతనంతో పనిచేశారు. సిఐటియు ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాల నుంచి అనేక పోరాటాలు చేసి కార్మికులు 15వేల 600 రూపాయలు వేతనం సాధించుకున్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి ఇబ్రహీంపట్నం బాలాజీ గార్డెన్ లో మున్సిపల్ కార్మికులకు మెగా హెల్త్ క్యాంప్ ,మున్సిపల్ సానిటెషన్, కార్మికులకు హెల్త్ క్యాంప్ చేస్తు, మున్సిపల్ కార్మికులకు 6 నెలల నూనె సబ్బులు, డ్రెస్ కోట్ లను పంపిణి చేశారు. కార్మికులకు వేతనము పెరిగిన సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కు షాల్వా కప్పి సన్మానం చేయడం జరిగింది, సిఐటియు ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిటీ తరఫున అభినందనలు తెలియజేశారు.మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26వేల వేతనం కోసం రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేయాలని సిఐటియు మున్సిపల్ కన్వీనర్ చింతపట్ల ఎల్లేశ అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు బండారి యాదయ్య,సాయి కృష్ణారెడ్డి, కప్పాటి రాజు, హనుమండ్ల యాదయ్య, యాచారం సురేశ, కుమార్, శరత్, వెంకటమ్మ, అండాలు, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం గేట్లో తీవ్ర బురద, చెత్తా చెదారం తో పనిచేయని, డ్రైనేజీలు, దోమలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు...



మన సాక్షి గొంతుక //గోదావరిఖని//రామగుండం మునిసిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ గేటు పరిధిలోని పరిసర ప్రాంతాలలో దోమల బెడదా, బురదతో కూడిన కాలువలు, డ్రైనేజీలు,దారుల మాయం అయి స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఒక్క ప్రక్క ఆర్. ఎం. సి. వంద రోజుల ప్రణాళికతో వాడ, వాడ లలో గుంతలు, మురికి కాలువలు శుభ్రం చేస్తున్నామని,విరివిగా, ప్రచారం చేస్తూన్న, క్రమంలో స్థానిక లక్ష్యం పురం గేటు వైపు మంత్రం చూడకుండా దాటేసి వెళ్తున్నారని, స్థానికులు వాపోతున్నారు.మరో ప్రక్క ఇష్టం ఉన్నపుడు, కరెంట్ కట్ చేస్తూ ప్రజలను ఇబ్బందులకు, గురి చేస్తున్నారు.సకాలంలో పన్నులు కట్టాలని వార్షిక సంవత్సరం,లో మాత్రం ఇంటింటికి తిరిగి ప్రచారం చేసి పన్నులు వసూలు చేసారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లు,లేక బురదలో,రాకపోకలు సాగిస్తున్నామని భాదను వ్యక్తం చేస్తున్నారు.చెత్త డబ్బాలు,కూడ పెట్టడం లేదని తెలిపారు. రామగుండం మునిసిపల్ కార్పొరేషన్ సంబధిత అధికారుల, స్థానిక నాయకులు వెంటనే స్పందించి రోడ్ల సమస్యలను పరిష్కరించాలన, విన్నవించుకుంటున్నారు. లక్ష్మీపురం,గేటు,

## పెద్దపల్లి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం యెక్క "జిల్లా 14 మండలాల.కార్యవర్గ సమావేశానికి



మన సాక్షి గొంతుక //గోదావరిఖని//రామగుండంశుక్రవారం సాయంత్రం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రమేశ్ బాబు మరియు వారి కార్యవర్గ ప్రతినిధులు హాజరు కావడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడుస్తున్నా మానిఫెస్టోలో పెట్టిన "గౌరవ వెతనాన్ని" 300 రూ.ల కమీషన్ ను ఇంతవరకు ప్రకటించకపోవడాన్ని దుయ్యబడుతూ...గత కొన్ని సంవత్సరాలుగా ఇప్పటివరకు ఏది సాధించినా... స్ఫూర్తివంతమైన ఉద్యమం ద్వారా మాత్రమే సాధ్యమైందని, గాంధేయ పద్ధతిలో ఉద్యమ కార్యాచరణను ముందుకుపోవలసిన ఆవశ్యకత గురించి బత్తుల రమేశ్ బాబు గారు, హాజరైన రాష్ట్ర,జిల్లా ప్రతినిధులు సమావేశంలో ప్రదానంగా చర్చించడం జరిగింది.సమావేశానికి ముందు రమేశ్ బాబు ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై సర్జరీ ద్వారా కోలుకుంటున్న పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బండారి వెంకటేశ్ గారిని పరామర్శించి, వారి ఆరోగ్యం తొందరగా బాగుపడాలని భగవంతుని ప్రార్థించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు దైర్యం చెప్పడం జరిగింది.సమావేశానికి పెద్దపల్లి మండల అద్యక్షులు శంకర్ అధ్యక్షత వహించారు. జిల్లా ప్రదాన కార్యదర్శి మద్దెల నర్సయ్య అధ్వర్యంలో అన్ని మండలాల అద్యక్షులు,ప్రదాన కార్యదర్శులు మరియు జిల్లా ప్రతినిధులు హాజరయ్యి విజయవంతం చేయడం జరిగింది.




## కొంకటి లక్ష్మీనారాయణ పరామర్శించిన

# దళిత నాయకులు

మన సాక్షి గొంతుక //గోదావరిఖని//రామగుండం కార్పొరేషన్ కొంకటి లక్ష్మీనారాయణ.మోకాలికి ఆపరేషన్ అయి చికిత్స పొందుతున్న,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఇతర దళిత సంఘాల నాయకులు హైదరాబాదులో కలిసి పరామర్శించారు, ఇటీవల నిమ్స్ హాస్పటల్లో మోకాలికి ఆపరేషన్ జరగడంతో గత 20 రోజులుగా వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కుర్మపల్లి మాజీ సర్పంచ్ శ్రీ,మామిడిపల్లి బాపయ్య , ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు , ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు లింగమల్ల శంకరయ్య , ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ గూళ్ళ రాజు కొంకటి లక్ష్మీనారాయ కలిసి పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారి దృష్టికి మరియు కమిషన్ సభ్యుల దృష్టికి దళితుల సమస్యలు చైర్మన్ శ్రీ బక్కి వెంకటయ్య గారికి కమిషన్,సభ్యులకు కృతజ్ఞతలు,,శ్రీబొంకూరి మధు ,పెద్దపల్లి జిల్లాలో ఎస్సీ ఎస్టీ వర్గాల ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, దృష్టికి కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ దృష్టికి తీసుకు రావడం జరిగింది,, పెద్దపల్లి జిల్లాలో ఇతర కులాల చేత దళితులు అనేక రకాల వేధింపులు ఎదుర్కొంటున్నారని వీటిపై ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చైర్మన్ బక్కి వెంకటయ్య దృష్టికి, కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ తీసుకువెళ్లడం జరిగింది ఇంకా అనేక ఇబ్బందులకు గురి చేసే వారిని ఆవేదన చెందారు, దళితుల సమస్యల పరిష్కారంలో అంకితభావంతో పనిచేస్తున్న చైర్మన్ బక్కి వెంకటయ్య అందుబాటులో ఉన్న కమిటీ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ శాలువాతో ఘనంగా సన్మానించి వారికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కుర్మపల్లి మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు శ్రీ,బొంకూరి మధు ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు లింగమల శంకరయ్య , ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్.గూళ్ళ రాజు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కరుణించినా..

## కనికరించని అధికార యంత్రాంగం



మన సాక్షి గొంతుక మల్లాపూర్ జులై 19 : ఉపాధ్యాయుల సర్దుబాటులోభాగంగా మల్లాపూర్ మండలం లోని రేగుంట ప్రాతమిక పాఠశాలలో 123 మంది విద్యార్థులు ఉన్నారు. అలాగే ప్రీ ప్రైమరి విద్యార్థులు 20 మంది మొత్తం 143 మంది విద్యార్తులుండగా ఈ పాఠశాలలో మొత్తం ఐదుగురు ఉపాధ్యాయులు ఉన్నారు.వీరిలో ఒక టీచర్ ని బదిలీ చేయగా విద్యార్థుల తల్లీ తండ్రులు, యూత్ సభ్యులు గ్రామస్తులు రెండు రోజుల క్రితం (గురువారం) నిరసన తెలుపగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ డీ.ఈ.ఓ మరియు ఎం.ఈ.ఓ లతో మాట్లాడి మీ టీచర్ ని మీ పాఠశాలలోనే ఉంచుతామని టీచర్ బదిలీని నిలిపి వేసినట్లు గ్రామస్థులకు , విద్యార్థుల తల్లి దండ్రులకు తెలపడంతో శాంతించారు.కానీ అధికారులు మభ్యపెట్టి విద్యార్థుల తల్లీ తండ్రులకు తెలియకుండా బదిలీ చేయడంతో విద్యార్థుల తల్లీ తండ్రులు యూత్ సభ్యులు గ్రామస్తులు రోడ్డుపై బైటాయించి శనివారం ధర్నా చేశారు.. డీ.ఈ.ఓ మరియు ఎం.ఈ.ఓ స్పందించి న్యాయం చేసే వరకు పోరాటం చేస్తామని విద్యార్థుల తల్లీ తండ్రులు, ఆల్ అసోసియేషన్ మరియు స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు గణవేణి మల్లేష్ యాదవ్ మాజీ సర్పంచ్ కుందేళ్ల నర్సయ్య, నరహరి యూత్ సభ్యులు గ్రామస్తులు అన్నారు..సత్వరమే డీ.ఈ.ఓ మరియు ఎం.ఈ.ఓ సంబంధిత అధికారులు స్పందించి న్యాయం చేయని యెడల సంబంధిత అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని అన్నారు.ఈ సందర్భంగా రోడ్డు పై ట్రాఫిక్ జామ్ కావడంతో మల్లాపూర్ ఎస్సై రాజు వచ్చి విద్యార్థుల తల్లీ తండ్రులకు నచ్చ చెప్పి ధర్నాను విరమింప చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లీ తండ్రులు, యూత్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.